విద్యార్థులకు విందు భోజనం

విశాలాంధ్ర-నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవ పల్లెలోని క్రీడా మైదానంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సీనియర్ టిడిపి నాయకులు చామంచి పెంచలయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు గురువారం విందు భోజనాన్ని అందజేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, మట్టి బాబు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు వేణు, గంగనపల్లి శ్రీనివాసులు, తుంటి రమణయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఆర్ఎస్ రోడ్డులో మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ ఆధ్వర్యంలో రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు కేకును కోసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అలాగే పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పదవ తరగతి చదువు తున్న 43 మంది విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయుడు అనుపల్లి పుల్లయ్య కుమారుడు వరప్రసాద్ గురువారం నాడు పరీక్ష సామాగ్రి బహుకరించడం జరిగింది.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 24, జనవరి 2025 | 8 పేజీలు

పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నా చలించని అధికారులు

- గ్రీన్ ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేస్తాం

: సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు

విశాలాంధ్ర- పీలేరు : కొండలను పేల్చి పర్యావరణాన్ని దెబ్బ తీస్తున్నా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని, వారిపై గ్రీన్ ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేస్తామని సీపీఐ అన్నమయ్యజిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు హెచ్చరించారు. గురువారం కె.వి.పల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొండలను, జిలిగ్నెట్ , జిలెటిక్, వంటి నిషేధిత మందులతో బలమైన కొండలను పేల్చడం వల్ల పర్యావరణం కలుషితమై అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు ముఖ్యంగా , జీవవైవిధ్యం కోల్పోవడం , జంతు జాతులు అంతరించి పోతాయి,నేల కోత, ఏర్పడుతుంది, నీటి కాలుష్యం, అయి అడివి పల్లి ప్రాజెక్టు సమీపంలో ఉన్న గ్రామాలలో ఉన్న పాడి ఆవులు, గొర్రెలు, మేకలు, జీవాలు చచ్చిపోయే ప్రమాదం ఉందన్నారు ,ఆ బ్లాస్టింగ్ దుమ్ము రేణువులను విడుదల చేయడం వల్ల వాయు కాలుష్యం అవుతుందన్నారు ఈ శబ్ద కాలుష్యం వల్ల వన్యప్రాణులకు ఇబ్బంది ఏర్పడడంతో పాటు సహజ ప్రక్రియలకు అంతరాయం కలుగుతుందన్నారు మేము గత మూడు నెలల నుండి అడివిపల్లి నీటి ప్రాజెక్టు కొండలను కొల్లకొట్టడం వల్ల ప్రాజెక్టు -5లో

అధికారులు.. ఘనాపాటీలు !

- ఫిర్యాదుపై స్పందన కరువు
- పరిష్కరించకుండానే మూసివేత
- ఉన్నతాధికారులను ఏమార్చే ప్రయత్నం
- మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శికి ఫిర్యాదు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రజల నుండి ఏవైనా ఫిర్యాదులు అందిన సందర్భాలలో సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ అవి పరిష్కారానికి వీలుకానివి అయితే సదరు ఫిర్యాదుదారులకు సంతృప్తికర సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. అలాకాకుండా ఫిర్యాదులోని అంశాలను వక్రీకరిస్తూ క్షేత్రస్థాయి పరిశీలన జరపకుండానే సదరు ఫిర్యాదులను మూసివేస్తూ ఉన్నతాధికారులకు నివేదించడం కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులకు పరిపాటిగా మారింది. ఈకోవకు చెందినవారే ఎర్రగుంట్ల పురపాలిక యంత్రాంగం. స్థానిక నాలుగు రోడ్ల కూడలి నుండి ఎర్రగుడిపాడు రస్తా ఆక్రమణలను తొలగించడంతో పాటు ఇక్కడి గ్రామ నట్టం ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని కోరుతూ ఈనెల 6వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలువురు ఫిర్యాదు చేయడం జరిగింది. 90 రోజులలో సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు హుటాహుటిన 19 రోజులకే సమస్యను వక్రీకరిస్తూ ఫిర్యాదును మూసివేయడం జరిగింది. ఇక్కడ ప్రభుత్వ స్థలం అసలే లేదని, రస్తా యధాతథంగా ఉందని ఉన్నతాధికారులకు నివేదించడం గమనార్హం. ఈ రస్తాకు సంబంధించిన సర్వే నెంబర్లతోపాటు వైశాల్యాన్ని పత్రికల్లో కథనాలుగా ప్రచురితమైనప్పటికీ పురపాలిక యంత్రాంగం వాటిని పరిగణలోకి తీసుకోకుండా ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించడం ఏ మేరకు సబబో అధికారులే ఆత్మ విమర్శ చేసుకోవాలి. కళ్లకు కట్టినట్లు ఆక్రమణలు రస్తా ప్రారంభంలోనే ప్రత్యక్షంగా కనిపిస్తున్నప్పటికీ రస్తా యధాతథంగా ఉందంటూ నివేదించడం వీరు ఘనాపాటీలనేందుకు -5లో

యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనే లోకేష్ లక్ష్యం

మంత్రి లోకేష్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి లక్ష్యంగా యువనేత రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశగా అడుగులు వేస్తున్నారని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో లోకేష్ 42వ జన్మదిన వేడుకను గురువారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పేరుతో రాష్ట్రమంతా పాదయాత్ర నిర్వహించి, నేరుగా ప్రజల కష్టాలు, నిరుద్యోగ యువత బాధలు నేరుగా తెలుసుకున్నారని చెప్పారు. వైసిపి ప్రభుత్వం కుట్ర పన్ని చంద్రబాబును అక్రమ అరెస్టు చేయిస్తే, లోకేష్ ప్రజల్లో ధైర్యం నింపారని వారు గుర్తు చేశారు. పెట్టుబడి దారులను ఏపీ వైపు నడిపించి, పరిశ్రమలు నెలకొల్పి యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు, ఉపాధి కల్పించేందుకు లోకేష్ నిరంతరాయంగా కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని వైసిపి గాలికొదిలేసి పాలన సాగించడంతోనే, ప్రజలు వైసీపీకి ఓటమిని చవి చూపించారన్నారు. లా కాలేజీ, షామీరియా బ్రిడ్జిలను పూర్తి చేస్తామని, ప్రజల నీటి అవసరాల కోసం లింగంపల్లి పెన్నాలో తప్పక చెక్ డ్యాం నిర్మించక తప్పదన్నారు. కడప అభివృద్ధికి చంద్రబాబు కట్టుబడి ఉన్నారని చెప్పారు. అవినీతి చేయడం తప్ప వైసీపీ నాయకులకు అభివృద్ధి చేత కాలేదని, నకిలీ డాక్యుమెంట్లతో స్థలాలు, భూములు కబ్జా చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఉన్న భయాలు, కూటమి ప్రభుత్వంలో లేవన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధిలో శ్రమ శక్తి సంఘాలు

- అవినీతి అక్రమాలకు చెక్

విశాలాంధ్ర-రాయచోటి: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమా లకు చెక్ పెట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు ఉపక్రమించాయి. అందు లో భాగంగా శ్రమ శక్తి సంఘాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గతంలో ఈ సంఘాల ద్వారా ఉపాధి పనులు జరిగేవి. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో మేట్ విధానాన్ని తొలగించారు. అడ్డగోలుగా బోగస్ పేర్లు చేర్చి భారీగా అక్రమాలకు పాల్పడ్డారు. ఉపాధి హామీ పథకంలో బోగస్ పేర్లను వేరుచేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలకు ఎనలేని పోటీలు పడ్డారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉపాధి హామీ పథకం కల్పతరువుగా ఉంటుందని భావించి పలు రకాలుగా రాజకీయ పలుకుబడి ఉపయోగించి ఫీల్డ్ అసిస్టెంట్ గా నియమించ బడ్డారు. ఫిబ్రవరి 1 నుంచి శ్రమశక్తి సంఘాలు ఏర్పాటు చేసేలా ప్రణాళి కల రూపొం దించారు. కూలీల సమస్యలను పరిష్కరించే దిశగా క్షేత్ర సహాయకుడు శ్రమశక్తి సంఘాల్లోని వేతన దారులకు మధ్య అనుసంధాన కర్తగా శ్రమ మిత్రలు వ్యవహరిస్తున్నారు. జాబ్ కార్డులు పొందిన వారిలో కొత్త సంఘం ఏర్పాటు చేసి అర్హులైన వారిని మేట్ గా నియమించే ప్రక్రియ ఈ నెలాఖరుకల్లా పూర్తి కావాల్సి ఉంది. 50 మంది కూలీలకు ఒక మేటును నియమిస్తారు. గతంలో రోజు కూలి 272 ఉండగా ప్రస్తుతం 300 రూపాయలుగా నిర్ణయించారు.కూలీల సంఖ్య రోజురోజుకు పెరుగుతుం దని అధికారు లు చెబుతున్నారు. ఈ నెలాఖరులోక శ్రమ శక్తి సంఘాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

పీఎం పోషణపై సమగ్ర విచారణ

విశాలాంధ్ర – రామసముద్రం : పియం పోషణ పై మండలం లోని దిన్నిపల్లె వద్ద ఉన్న కస్తూర్బా పాఠశాలలో రెండు రోజుల నుండి సమగ్ర విచారణ జరుగుతోంది. డి ఆర్ పి లు సురేంద్రన్ సుధాకర్లు 22 .23 రెండు రోజులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. రికార్డుల తనిఖీ మౌలిక సదుపాయాలు భోజనవసతి అధ్యాపకుల బోధన తదితర అంశాలపై లోతుగా నివేదిక ప్రభుత్వా నికి అందివ్వనున్నట్లు తెలిపారు. ఆరవ తరగతి నుండి ఇంటర్మీడి యట్ వరకు 243 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. పిల్లలను అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ పఠాన్ మస్తాన్ బి మహిళ ఉపాధ్యాయురాల్లు తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి నారాలోకేష్

విశాలాంధ్ర- యర్రగుంట్ల : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం కేక్ కట్ చేసి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఐటీ రంగాన్ని బలోపేతం చేసి దేశవ్యాప్తంగా అంతర్జాతీయ స్థాయిలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. లోకేష్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ముం దుకు సాగుతూ ప్రజాసేవకు అంకితం కావాలని వారు ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల, పట్టణ అధ్యక్షులు మేకల మోహన్‌రెడ్డి, సంజీవరెడ్డితో పాటు కూటమి శ్రేణులు తుమ్మలపల్లె గంగాధర్‌రెడ్డి, చిలమకూరు నాగేశ్వర్‌రెడ్డి, కోడూరు శివశంకర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, మేకల రాజశేఖర్‌రెడ్డి, వెంకటేష్, తుంగా మోహన్, హరినాథరెడ్డి, టైలర్ మాబు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల ఆశాజ్యోతి లోకేష్

విశాలాంధ్ర -రామసముద్రం : రాష్ట్ర ప్రజల ఆశాజ్యోతి ఐటీ మినిస్ట ర్ నారా లోకేష్ అని మండల తెలుగు దేశం పార్టీ నాయకులు కొని యాడారు. నారా లోకేష్ జన్మదినము పురస్కరించు కుని గురువారం స్థానిక చెక్పోస్ట్ కూడలిలో లోకేష్ చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో పాలాభిషే కం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమం లో నాయకులు కొండూరు నారాయణరెడ్డి కృష్ణంరాజు యాదవ్ ముని వెంకటస్వామి శివశంకర్ మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డిరాజేష్ రూపేష్ రెడ్డి బాలాజీ కృష్ణప్ప చాంద్ బాషా కృష్ణమూర్తి, శివారెడ్డి రమేష్ రెడ్డి, లేకుపల్లి రామ్మూర్తి, రెడ్డప్ప, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

వీఆర్వో మృతి

విశాలాంధ్ర -రామసముద్రం : మండలంలోనిఊలపాడు రెవిన్యూ వీఆర్వో గా పనిచేస్తున్న శ్రీనివాసులు గురువారం మృతి చెందాడు. మృతుడు శ్రీనివాసులు స్వస్థలం వాయల్పాడు. గడచిన కొన్ని రోజుల నుండి అనారోగ్యం తో బాధపడుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.వీఆర్వో మృతి పై తహసిల్దార్ నిర్మలాదేవి సంతాపం వ్యక్తం చేశారు. విఆర్వోలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ రాజ్యాంగ ప్రకటన కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర - బద్వేలు : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి పిలుపు మేరకు, "జై బాపు జై భీమ్ జై సంవిధాన్" కార్యక్రమంలో భాగంగా, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, బద్వేల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎన్‌డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో బద్వేల్ లోని వివిధ కాలేజీల్లో రాజ్యాంగ ప్రకటనల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విజయ జ్యోతి మాట్లాడుతూ ! కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, రాజ్యాంగంపై దాడులు, జాతీయ నాయకులకు అవమానపరిచే విధంగా మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని ప్రతి పౌరునికి తెలియాలని ఉద్దేశంతో, అదే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ యొక్క కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుం దని, ఈ యొక్క కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తామని, అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని ఆమె స్పష్టం చేశారు కార్యక్రమంలో బద్వేల్ మాజీ పట్టణ అధ్యక్షుడు అచ్యుత రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహ, నరసింహ యాదవ్, గుర్రప్ప ,సుధాకర్ రెడ్డి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ ఇసి గంగిరెడ్డి జయంతి

విశాలాంధ్ర- పులివెందుల: స్థానిక శ్రీనివాస థియేటర్ సమీపంలో మెకానిక్ శేఖర్ ఆధ్వర్యంలో గురువారం డాక్టర్ ఇసి గంగిరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఇసి గంగి ొడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక అంధుల ఆశ్రమం నందు అంధులకు స్వీట్లు పంపిణీ చేశారు, కార్యక్రమంలో ఇసి గంగిరెడ్డి చేసిన సేవలను స్మరించుకున్నా రు , కార్యక్ర మంలో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్లు హాల్ గంగాధర్ రెడ్డి, హఫీజ్, రసూల్, పార్నపల్లి కిషోర్, వెంకట సుబ్బయ్య, కౌన్సిలర్లు గండి రాము, ఖాదర్,కో ఆప్ష న్ చంద్రమౌళి, కోళ్ల భాస్కర్, హరి, రాయుడు, మొహమ్మద్, మెకానిక్ శేఖర్, శ్రీరాములు పాల్గొన్నారు.

అన్నదాన సత్రాన్ని సీజ్ చేసిన అధికారులు

విశాలాంధ్ర - ఖాజీపేట : మండల పరిధిలోని పుల్లూరు పంచాయతీలో గల నాగనాథేశ్వర స్వామి కడప జిల్లా ప్రజలకు కొలిచిన వారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్నాడని అయితే అక్కడ కొందరు వ్యక్తులు కొండ క్రింది భాగంలో అన్నదాన సత్రం నెలవుగా చేసుకుని మందు తాగడం, మాంసం తినడం, వ్యభిచారం నిర్వహించడం తదితర అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడుతుండడం గమనించిన కొంతమంది భక్తులు దేవస్థాన చైర్మన్ అయిన తన దృష్టికి తేవడంతో తక్షణం స్పందించి అధికారులకు ఫిర్యాదు చేశానని నాగ నాగేశ్వర కోన చైర్మన్ గంగవరం ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు స్పందించి గురువారం జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఈవో ఎమ్ ఎస్ ప్రసాద్, ఎమ్మార్వో మహబూబ్ బాషా, విఆర్ఓ బాబు, రెవెన్యూ అధికారులతో పాటు స్థానిక పోలీసులు పాల్గొని అన్నదాన సత్రాన్ని పరిశీలించడంతోపాటు తాళం వేసి సీజ్ చేశారని ఆదినారాయణ రెడ్డి తెలిపారు.

అనారోగ్య కేంద్రంగా.. విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్

విశాలాంధ్ర-రామాపురం : మండలం గువ్వల చెరువు గ్రామ పరిధిలోని శిధిలావస్థలో హెల్త్ క్లినిక్ ఉప సెంటర్‌ను గురువారం సిపిఐ బృంద సిపిఐ రాయచోటి నియోజవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మర్రి సుమిత్ర టీవీ సుదర్శన్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని పేదలకు మెరుగైన వైద్య సదుపాయం కల్పిస్తున్నామని గొప్పలు చెబుతున్నారే తప్ప ఆచరణలో సాధ్యం కాలేదు అన్నారు ఎందుకు నిదర్శనం గువ్వల చెరువు ప్రాథమిక ఉపకేంద్రం శిధిలావస్థలో ఉన్న ఏ ఒక్కరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలకు వైద్య సదుపాయం ఉండాలని ఆరోగ్య కేంద్రానికి వస్తారు కానీ ఇక్కడ ఉన్న ఆరోగ్య కేంద్రం అనారోగ్య కేంద్రం గా మారిం దన్నారు. ముందువైపు డ్రైనేజీ మురికి నీరు చుట్టూ కాంపౌండ్ వాల్ లేక పిచ్చి మొక్కలతో పాములు విష పురుగులు తిరుగుతుం డడంతో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది కూడా ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఒక భయాందోళనలో ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి పక్కా భవనం ఏర్పాటు చేసి పేద ప్రజలకు మెరుగైన వైద్య మందల చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు యు జగదీష్ ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 12 మందికి ఉద్యోగాలు

విశాలాంధ్ర-రాయచోటి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, సీడ్ ఆప్, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్, రాయచోటి నందు జాబ్ మేళా ద్వారా 12 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ జాబ్ మేళాలో 2 కంపెనీలు అయినా అపోలో ఫార్మసీ, ఫ్లిప్ కార్ట్ పాల్గొన్నాయి. కంపెనీ ప్రతినిధులు నిర్వహించిన ఇంట ర్వ్యూలో 32 మంది హాజరు కాగా 14 మంది సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన అభ్యర్థుల కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, స్కిల్ డెవలప్మెంట్ ప్లేస్మెంట్ ఆఫీసర్ వెంకటేష్, ఏపీఎస్ డిసి కోఆర్డినేటర్ గణేష్ నాయక్, సీడాప్ స్టాఫ్ పెంచలయ్య ఉన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - మైదుకూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనయుడు ఆంధ్ర ప్రదేశ్ ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గురువారం మైదుకూరు టీడీపీ కార్యాలయం లో స్థానిక శాసన సభ్యులు పుట్టాసుధాకర్యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది దాసరి బాబు, టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. భవిష్యత్తులో నారా లోకేష్ మరింత రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎరుకలయ్య, రమేష్ నాయుడు, ధనపాల యుగంధర్ ,ప్రసాద్, బండి అమర్, లక్ష్మీనారాయణ ,పాల మాబు ,రేనాటి వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

విశాలాంధ్ర-బద్వేల్ : హెల్మెట్ ధరించండి సురక్షితంగా ప్రయాణం చేయండి అని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు అన్నారు. 36వ జాతీయ భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఎంవిఐ శేఖర్ రావు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన నిర్వహించారు. బద్వేలు పలు ప్రధాన రహదారులలో పలువురుతో కలిసి ర్యాలీని చేపట్టి వాహనాలతోనే ప్రతి ఒక్కరు సీట్ బెల్టు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలంటూ పలు రకాల సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. రోడ్డు ప్రమాదాలపై పలువురికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని పలువురు, డ్రైవింగ్ స్కూల్స్, షోరూమ్స్ టాక్సీ స్టాండ్ డ్రైవర్స్ ఓనర్స్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో విద్యుత్ ఉద్యోగులు

అనాథాశ్రమానికి సరుకులు వితరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని తిప్పలూరు గ్రామంలో గల ఎద్దుల పెద్ద శేషమ్మ అనాథ ఆశ్రమంలోని అభాగ్యు లకు నెలకు సరిపడ నిత్యావసర సరుకులను వితరణ చేసి మానవ త్వాన్ని చాటుకున్న విద్యుత్ ఉద్యోగులను పలువురు అభినందిస్తు న్నారు. గురువారం రూ.31వేలు విలువ చేసే సరుకులను కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం పక్షాన ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతుగా సాయం అందిస్తే అభాగ్యులకు కొండంత భరోసా లభించినట్లు అవుతుందని ఆశ్రమ నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కె.రమేష్, కార్యదర్శి నాగశేషారెడ్డి, కోశాధికారి ఎన్.నరసింహులు, ప్రొద్దుటూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వి.రమణారెడ్డి, ఎర్రగుంట్ల సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్‌కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటి వ్ ఇంజనీర్ ప్రియదర్శన్‌రెడ్డితో పాటు బర్నబాస్, ఎం.వి.చలపతి, పరశురాం, మధుసూదన్‌రెడ్డి, బాలకొండయ్య, గంగాధర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

అనాథాశ్రమంకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

విశాలాంధ్ర - రామాపురం : వాసుదేవ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు శివశంకర్ రెడ్డి(నాని) ఆర్థిక సహాయంతో బండపల్లి మహావిష్ణు దేవాలయం దగ్గర శ్రీ సాయి వెంకయ్య స్వామి కసిరెడ్డి నాయన అనాథాశ్రయంకు వాటర్ ప్యూరిఫైయర్ ఇవ్వడం జరిగిందని అధ్యక్షులు లయన్ పి.శివారెడ్డి తెలిపారు. అనంతరం దాత శివ శంకర్ రెడ్డి (నాని) మాట్లాడుతూ మా తండ్రి వాసుదేవ రెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే బండపల్లి మహావిష్ణు దేవాలయం దగ్గర శ్రీ సాయి వెంకయ్య స్వామి కసిరెడ్డి నాయన అనాథాశ్రయం వాటర్ ప్యూరి ఫైయర్ అందజేయడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ ఛైర్మన్ లయన్ షేక్ మహమ్మద్,డిస్ట్రిక్ట్ ఛైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర(బబ్లూ), లయన్ ఆంజనేయులు,దాత కుటుంబ సభ్యులు చింటు, ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

నారా లోకేష్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మ దినం సందర్భంగా గురువారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహిం చారు. ఈ రక్తదాన శిబిరానికి రాయచోటి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రక్తదానం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టిడిపి కార్యాలయాలలో భారీగా రక్తదాన శిబిరాలు, కేక్ కట్ చేయడం వంటి పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. దీంతో నేడు మంత్రి క్యాంపు కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క రూ రక్తదానం చేయాలన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, మరొకరికి ప్రాణదాతలు అవుతార న్నారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్త లు సంబరాలు జరుపుకున్నారు.

నేటి యువతరానికి నారా లోకేష్ ఒక స్ఫూర్తి

విశాలాంధ్ర-పులివెందుల: నేటి యువతరానికి మంత్రి నారా లోకేష్ ఒక స్ఫూర్తి అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవి కొనియాడారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో గురువారం రాగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. పులివెందుల పట్టణంలోని శ్రీవారి ఆలయం దగ్గర కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి శాసన మండలి సభ్యులు రామగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. అంతకుముందు పులివెందుల పట్టణంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉమాదేవి మాట్లాడుతూ పార్టీలో యువ నాయకుడిగా అడుగుపెట్టి, రథసారథిగా పార్టీని విజయతీరాలకు చేర్చడంలో కీలక పాత్ర పోషించి, మంత్రిగా తన బాధ్యతలను అత్యుత్తమంగా నిర్వర్తిస్తూ, తనకంటూ ఒక ప్రత్యేక ముద్రను వేస్తూ, ప్రజల హృదయాలను గెలుచుకుంటున్న మంత్రి నారా లోకేష్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూరా రెడ్డి, రమణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, గంగిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

దీనబంధు ఆశ్రమంలో: లింగాల సమీపంలోని

దీన బంధు ఆశ్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా వృద్ధులకు పండ్లు ,స్వీట్లు పంపిణీ చేశారు. కావాల్సిన సరుకులు శాసనమండలి సభ్యు లు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి కుమారుడు భూమిరెడ్డి మణికంఠరెడ్డిలు అందించారు. వృద్ధుల సమస్యలు భూమిరెడ్డి ఉమాదేవి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. వారి సమస్యలు విన్న ఉమాదేవి గారు శాసనమండలి సభ్యులు రామగోపాల్ రెడ్డి ద్వారా సమస్యలన్నిటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అలాగే పింఛన్ కూడా ఏర్పాటు చేయిస్తానని ఆమె వారికి హామీనిచ్చారు.

రాజ్యాంగంపై అవగాహన కల్పించడంలో విద్యార్థులే కీలకం

విశాలాంధ్ర-పులివెందుల: భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించడంలో విద్యార్థులే కీలకమని పులివెందుల అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ధ్రువ కుమార్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి పిలుపు మేరకు, "జై బాపు జై భీమ్ జై సంవిధాన్" కార్యక్రమంలో భాగంగా ఆయనతో పాటు పులివెందుల మండలా ధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యం లో గురువారం పట్టణ పరిధిలోని వివిధ కళాశాలల్లో రాజ్యాంగం గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతు భారత రాజ్యాంగం భారత ప్రజలమైన మనము మన భారతదేశాన్ని సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజా స్వామ్య గణతంత్ర రాజ్య వ్యవస్థగా నిర్మించేందుకు పవిత్ర దీక్షతో తీర్మా నించి మన దేశ పౌరులందరికీ సామాజిక ఆర్థిక రాజకీ య న్యాయాల్ని ఆలో చనా భావప్రకటనా మత విశ్వాస ఆరాధనా స్వేచ్ఛ ను హోదాల్లో నూ అవకా శాలలోను సమాన త్వాన్ని సాధించే దుకు వ్యక్తి గౌరవాన్ని జాతీ ఐక్యత సమగ్రతను కల్పించే సౌభ్రాతృత్వాన్ని పెంపొందించ చాలని మన రాజ్యాంగ నిర్మాయక సభలో 1949 నవంబర్ 26వ తేదీన ఈ రాజ్యాంగాన్ని స్వీకరించి శాసనీకరించి ఆమోదించి మనకు మనము సమర్పించుకుంటు న్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు,తుపల్లి రాజారెడ్డి, లక్ష్మీ రెడ్డి,వినోద్ కుమార్ రెడ్డి, చందు కుమార్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్ర బోస్ సాహస వీరుడు: తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య సమర యోధుడు,దేశ భక్తి పరాయణుడు,సాహస వీరుడు అని రాజ్య సభ మాజీ సభ్యులు,తులసిరెడ్డి కొనియాడారు. గురువారం వేంపల్లి లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతినీ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమర యోధుల లో నేతాజీ అగ్రగణ్యుడన్నారు. భారత మాత దాస్య శృంఖలాలు ఛేదించేందుకు విదేశాలలో అజాద్ హింద్ ఫౌజ్ అనే సైన్యాన్ని ఏర్పాటు చేసిన పోరాట యోధుడు అన్నారు మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి - నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని చెప్పిన దేశ భక్తి పరాయణుడు . తన జీవిత మంతా సాహసమే ఊపిరిగా జీవించిన సాహస వీరుడు అని పునరుద్ఘాటించారు. జైహింద్ నినాదం సృష్టికర్త అని భారత జాతీయ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేశారన్నారు. నాడు నేతాజీ స్వరాజ్యం కోసం పోరాడాడు. నేడు మనం సురాజ్యం కోసం పోరాడాలన్నారు. నేతాజీ జీవితం అందరికీ ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, చెన్నకేశవ, ఉత్తన్న, అమర్నాథ్ రెడ్డి, రవి, వేమా నాగరాజు, బద్రీనాథ్, చిన్నకొట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రామసుబ్బమ్మ మృతి బాధాకరం

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మాజీ సర్పంచు స్వర్గీయ చల్లా వెంకటయ్య సతీమణి రామసుబ్బమ్మ మృతి బాధాకరమని పలువురు పేర్కొన్నారు. వేముల పంచాయతీ పరిధిలోని బచ్చయ్యగారిపల్లె గ్రామంలో గురువారం రామసుబ్బమ్మకు అంత్యక్రియలు నిర్వహిం చారు. ఆమె కోడలు గంగాదేవి ఎంపిపిగా కుమారుడు వెంకటనారాయణ వైసిపి సీనియర్ నేతగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన వైసీపీ నాయకులు మాట్లాడుతూ రామసుబ్బమ్మ అకాల మరణం తమకు దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ఆమె పవిత్రాత్మకు శాంతిచేకూరాలని వారు భగవం తుడిని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బయపురెడ్డి, ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, యురేని యం అధికారులు, యుసిఐఎల్ జీఎమ్ సుమన్ సర్కారు, సూపరిండెంటె నవీన్ కుమార్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు గంగిరెడ్డి, ఈశ్వరరెడ్డి పత్ర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు, రామాంజ నేయులు, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లిలోని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి కార్యాలయంలో గురువారం మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేకుకట్‌చేసి పంపిణీ చేశారు. కార్యక్ర మంలో .అధ్యక్షుడు ఆర్‌వి రమేష్, వృషభాచ లేశ్వరాలయంమాజీ చైర్మన్ జివి రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో ఎస్‌పి జయచంద్రారెడ్డి, డాక్టర్ డివి సుబ్బా రెడ్డి, మల్లంగి గోపాల్‌రెడ్డి, మల్లంగి భాస్కర్‌రెడ్డి, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, ప్రకాష్, శివ, కావలి భానుకిరణ; చలం, కామిశెట్టి సతీష్, జయ, మహేష్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I GULAB TAJUDDIN (Old name) son of GANTA MAHA BOOB SAHEB, Resident of 9/162, Bhagath Singh Colony, Beside Yaseen Masjid, Utukuru, C.K. Dinne(M), YSR District, is hereby declared that I have changed my sur name as GANTA TAJUDDIN (New Name) hereafter call all purpose in future.

CHANGE OF NAME

I PARVATHA VISWANADHAM REDDY (OLD NAME), S/O P NARASIMHA REDDY R/O D.NO: 6/328, Vasantha Nagar Village & Post, Kodur (Mandal), Anna mayya Dist,Andhra Pradesh, Pin Code - 516101. I Changed my name to PARAVATHA VISWANADHA REDDY Hence forth, I will be known as PARAVATHA VISWANADHA REDDY S/O P NARASIMHA REDDY.

పశువైద్యశిబిరాలకు విశేష స్పందన

విశాలాంధ్ర – రాజంపేట: పుల్లంపేట మండలపరిధి లోని కోనయ్య గారి పల్లిలో గురువారం నిర్వహించిన పశుఆరోగ్య శిబిరంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అదనపు సంచాలకులు ఎస్. వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖలో అమలవుతున్న వివిధ రకాల పథకములను వ్యాధి నిరోధక టీకాలను వివరించారు ఎదకు రాని 14 పశువులను పరీక్షించి ఉచితముగా మందులు అందజేశారు. గోమార్లు రాకుండా మందులు పిచికారిచేసినారు. అదనపు సంచాలకుల ఏ సుబ్బలక్ష్మి జాగు వారి పల్లెకు చెందిన మినీ గోకులం పశువుల పాకను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజంపేట పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు వై.విజయభాస్కర్ రావు, రాజం పేట సహాయ సంచాలకులు డాక్టర్ కే ప్రతాప్, పుల్లంపేట పశువైద్యాధికారి డాక్టర్ సుదీష్,రెడ్డిపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ సుబ్బయ్య మరియు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయానికి మోకాళ్లపై మెట్లెక్కిన రవి కుమార్

విశాలాంధ్ర-వేంపల్లి: మంత్రి నారా లోకేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాల తో ఉండాలని రాష్ట్ర గిరిజ న కో-ఆపరేటివ్ కార్పొ రేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్. కొండ గంగ మ్మ మెట్లమీద మోకాళ్ళ పై కొండపైకి ఎక్కి ప్రత్యేక పూజలు చేశారు. తెలుగుదేశంపార్టీలో సామాన్య కార్యకర్తగా ఉండి గిరిజన సమస్యలపై నిత్యం అందు బాటులో ఉండడం వల్ల 2019లో బీటెక్ రవి నన్ను గుర్తించి జిల్లా స్థాయిలో ఎస్టి సెల్ అధ్యక్షుడిగా గుర్తించారు అన్నారు. అనంతరం 2019లో వైకాపా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జిల్లా స్థాయిలో గిరిజనుల సమస్యల పై పోరాడినందున నారా లోకేష్ నన్ను గుర్తించి గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించినందున నారా లోకేష్ జన్మదిన సందర్భంగా నారావారి కుటుంబం నిండు నూరేండ్లు ఆయురారోగ్యాల తో ఉండాలని కొండ గంగమ్మ మెట్ల మీద మోకాళ్ళ పై పైకి ఎక్కి కృతజ్ఞత భావాన్ని తెలియ పరచి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియ పరిచారు. తన ఎదుగుదలకు సహకరించిన బీటెక్ రవికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర–పోరుమామిళ్ల రూరల్ : కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని టిడిపి నాయకుడు రంగ సముద్రం ఎంపీటీసీ కల్లూరి రమణ ఆధ్వర్యంలో నారా లోకేష్ బాబు జన్మదిన వేడుక లు ఘనంగా పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో భారీ కేక్ కట్ చేసి నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు పంచి పెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో చెరుకూరి చెన్నరాయుడు, మల్లి కార్జున రెడ్డి,ఇమాం హుస్సేన్, కొండా కృష్ణారెడ్డి, రామ సుబ్బారావు, శెట్టెం ప్రతాప్, లేతుమిషన్ షరీఫ్, నాయాబ్, కేశవ, శ్రీకాంత్ ,చిన్న పాపయ్య, శివ ,కరిముల్ల,అన్వర్, నాగేంద్ర, గణేష్, శివ, కార్తిక్, భాష, కిషోర్, శ్యామ్, నారాయణ, కన్నా, సాగర్, చిన్న, నాగూర్,వినయ్, నాసిర్,అతికారి రాజా పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ ఐటి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పోరుమామిళ్ల పట్టణంలో కాశినాయన మండలం టిడిపి నాయకుడు బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

యువత భవిష్యత్తుపై విజన్ ఉన్న నాయకుడు నారా లోకేష్

– ఘనంగా యువ నేత జన్మదిన వేడుకలు
– సుగవాసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర –రాజంపేట: యువత భవిష్యత్తుపై విజన్ ఉన్నటువంటి నాయకుడు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నారు. గురువారం యువ నేత నారా లోకేష్ జన్మదినం సందర్భంగా పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డులో ఉన్నటువంటి టిడిపి కార్యాలయంలో అట్టహాసంగా వేడుకలను నిర్వహించారు. ముందుగా బిసి బాలుర వసతి గృహ విద్యార్థులకు నోట్ బుక్స్, ప్యాడ్స్, పెన్నులు, స్టేషనరీ అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పసుపు నేతల మధ్యలో భారీ కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అంతకు ముందు లోకేష్ జన్మదిన సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకలు చేయించారు. లోకేష్ బాబు పార్టీకి కోటి సభ్యత్వాలు నమోదు చేయించి, టిడిపిని ముందు వరుసలో నిల పారని. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి 3,132 కిలోమీటర్ల పాదయాత్ర చేసి టిడిపి సభ్యత్వం ఇన్సూరెన్స్ పెంపు ద్వారా కార్యకర్తలు అండగా నిలిచారని, కోవిడ్ సమయంలో ఆపద్బాంధవుడిగా సేవలు అందించాలని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అనంత రం లోకేష్ బాబు జన్మదిన సంద ర్భంగా రాజంపేట నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాల సుబ్రమణ్యం ఆధ్వర్యంలో సుమారు పదిమంది శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు . వీరిలో, పత్తిపాటి కుసుమ కుమా రి, సంబరపు వెంకట రమణ, దగ్గుపాటి నవీన్ చంద్ర, కావు టూరి ఆదినారాయణ, ఊటుకూరు చంగల్ రాయుడు, దొంతం శివ, పత్తిపాటి రవి, నెట్టెం శంకర, మంగేరి శేషయ్య, లక్ష్మీనారాయణ లక్ష రూపాయలు కట్టి తెలుగుదేశం పార్టీ శాసనసభ్యత్వం తీసుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగానే ఊటుకూరు టిడిపి నాయకులు చంగల్ నాయుడు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం లో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి వారి ఆదిత్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ, లక్ష్మీనారాయణ, రవి నాయుడు, శ్రీహరి, సుబ్బరాయుడు, రాజంపేట నియోజకవర్గ తెలుగు దేశం, జనసేన బిజెపి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తపేటలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం

విశాలాంధ్ర – ఖాజీపేట : మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది గురువారం విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య పరీక్షలు తప్పక చేయించుకోవాలి. ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతోపాటు, ఆరోగ్యం పై దృష్టి సారించాలని డిఎంహెచ్ఓ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు తప్పక వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనత వ్యాధికి గురైన వారిని గుర్తించి చికిత్స అందించాలని సూచించారు. భోజనం చేసే ముందు చేతుల శుభ్రత తప్పక పాటించాలని, వైద్య సిబ్బంది చేతుల శుభ్రత పై విద్యార్థులకుఅవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ ఆయేషా సుల్తాన్, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రమేష్, ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం, ప్రోగ్రాం మేనేజర్ నవీన్, పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలోనూ కూటమి ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-రాయచోటి: కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే విషయంలో అన్ని అంశాలలో స్పష్టంగా విఫలం చెందిందని వైఎస్సార్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. గురువారం రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ 8 నెలల పాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలను అందివ్వలేద న్నారు. అభివృద్ధి ముందుకు సాగలేదన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులకు, యువతకు మంచి జరగలేదని తాము స్పష్టమైన గణాంకాలతో చెబుతున్నామ న్నారు. వైఎస్ ఆర్ సిపి ప్రభుత్వంపై బురదచల్లడమే పనిగా పెట్టుకున్నారే కానీ, ఎంతమేర అభివృద్ధి చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

కలెక్టర్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి: కలెక్టర్ రాజకీయాలకతీతంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు. నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. తను కోసం నిర్మిస్తున్న కలెక్టర్ బంగ్లా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తయ్యేలా కలెక్టరే చూడాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, మదనపల్లె పరిశీలకులు హబీబుల్లా ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హరూ న్ బాష, వైఎస్ ఆర్ సీపీ నాయకులు పడమటి కోన బాబు రెడ్డి, కౌన్సిలర్లు గౌస్ ఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్, జానం రవీంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీబీ పరిరక్షణసదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర – జమ్మలమడుగు : ఏపీజీబీ ప్రధాన కార్యాలయ తరలింపుకు నిరసనగా సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10గంటల కు జమ్మల మడుగు లోని పాతబస్టాండ్ ఆవరణలో నిర్వహిస్తున్న ప్రజా అభిప్రాయ సదస్సు, సంతకాలు సేకరణను జమ్మల మడుగు నియోజకవర్గం ప్రజలు,ప్రజా సంఘాలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్స్,ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికులు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు విరివిగా పాల్గొని తమ తమ అభిప్రాయాలు తెలియ జేసి సంఘీభావం తెలిపి జయప్రదం చేయవలసినదిగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డి.మహమ్మద్ పిలుపునిచ్చారు.

రక్తదానం శిబిరంలో పాల్గొన్న యువత

విశాలాంధ్ర–గాలివీడు: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మండల తెలుగుయువత సభ్యులు విరివిగా పాల్గొని రక్తదానం చేశారు.గురువారం మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపి నాయకులు లక్ష్మి ప్రసాద్ రెడ్డి సారథ్యంలో బోరెడ్డిగారి పల్లి , పూలుకుంట యువత రక్తదానం చేశారు. సర్పంచ్ పార్థసారథి రెడ్డి యువ గళం సభ్యులు సాయి ప్రసాద్ రెడ్డి తెలుగు యువత శివ శంకర్, వీరాంజనేయులు ,ఆంజనేయులు, బాలాజీ, నాగార్జున, మొరార్జీ,వెంకట రమణ లు రక్తదానం చేశారు.అనంతరం బోరెడ్డిగారి పల్లి రామాలయం ప్రాంగణంలో లోకేష్ జన్మదినం సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచి, బాణాసంచా పేల్చి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, గోపాలయ్య, మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ,మాజీ వాటర్ షెడ్ చైర్మన్ రెడ్డి ప్రసాద్ రెడ్డి,టీడీపి నాయకులు నాగేశ్వరరావు, రామాంజులు రెడ్డి ,పద్మనాభయ్య, పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఖాజీపేట శాఖ, కడప.

బంగారు నగల బహిరంగ వేలం ప్రకటన

ఇందుమూలముగా యావ న్మందికి ప్రజానీకానికి ఖాజీపేట మండల కేంద్రంలోని భారతీయ స్టేట్ బ్యాం క్ యొక్క శాఖ మేనేజర్ అయిన నేను తెలియజేయునది ఏమనగా పోలం నాగరాజు, తండ్రి సుబ్బ రాయుడు నాగ సాని పల్లె గ్రామం ఖాజీపేట మండలం కడప జిల్లా సంబంధించిన రెండు చైన్లు **33.2gr** తమ శాఖ నందు **13/ 113** పత్రం **గోల్డ్ లోన్ అకౌంట్ 409506 70703** నెం. గా తన ఖా ఫుంచడమైన ది. ఇందు కు గాను లక్ష రూపాయలు రుణము పొంది ఉన్నాడు సదరు వ్యక్తి సకాలంలో వడ్డీతో కలిపి డబ్బులు చెల్లించక పోవడంతో రూ.1,31,000 అయినవి. ఈ మొత్తం వసూలు నిమి త్తం మా శాఖ నందు తనఖా పెట్టిన **33.2gr** రెండు చైన్లను **29/01/ 2025** బుధవారం బహిరంగ వేలం వేసి వచ్చిన మొత్తాన్ని బ్యాంకులో జమ చేసుకోగలవారమని తెలియజేస్తున్నాం.

గమనిక: ఈ వేలం పాటను వాయిదా లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వ హక్కులు కలవు.

సం/- బ్రాంచ్ మేనేజర్

ఎ.ఆర్ సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్

విశాలాంధ్ర-కడప : జిల్లా ఎస్పీ వి.విద్యా సాగర్ నాయుడు ఐ.పి.ఎస్ ఆదేశాల మేర కు ఏ.ఆర్ పోలీసులకు ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో, ఏ.ఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య పర్యవేక్షణలో నగర శివార్లలోని ఫైరింగ్ రేంజ్‌లో ఏ.ఆర్ పోలీసులకు వివిధ రకాల తుపాకులతో ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. మొబలై జేషన్ లో భాగంగా వార్షిక ఫైరింగ్‌లో పాల్గొన్న సిబ్బందికి వృత్తి నైపుణ్యం పెంచుకుందామని సూచించారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు సిబ్బందికి ఫైరింగ్ లో మెళకువలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డి.ఎస్పీ శ్రీనివాస రావు, ఆర్.ఐలు వీరేష్, శ్రీశైల రెడ్డి, టైటాస్, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సంబేపల్లె: టిడిపి యువ నేత ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలను తెలుగు యువత నాయకులు పొత్తూరి అశోక్ చౌదరి టిడిపి నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం లోకేష్ పుట్టినరోజు సందర్భంగా దేవరాయ నల్ల గంగమ్మ ఆలయం వద్ద 101 టెంకాయలు కొట్టి బర్త్ డే కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కిరణ్ కుమార్ రెడ్డి, మల్లారపరెడ్డి ప్రసాద్ నాయుడు, బాబు రెడ్డి ,బాలాజీ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-సంబేపల్లె: మండలంలోని గంగిరెడ్డి చెరువు సమీపంలో బండపై 65 సంవత్సరాల గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెంది నట్లు ఎస్ఐ భక్తవత్సలం గురువారం తెలిపారు. మండల పరిధిలోని చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారి సమీపంలోని గంగిరెడ్డి చెరువు దగ్గర బండపై గుర్తు తెలియని వృద్ధుడు (65) శవం కనిపించినట్లు స్థానికుల సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించినట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి ఆరోగ్యం బాగలేక మృతి చెంది ఉండవచ్చు అని గుర్తించినట్లు తెలియజేశారు. మృతి చెందిన వృద్ధుడు బ్లూ కలర్ ఫుల్ టీషర్ట్, తెల్ల గడ్డం కలదని. ఎవరైనా అతని ఆచూకి తెలిసినచో సంబేపల్లె ఎస్ ఐ ఫోన్ నెంబర్ 9121100566 కు సమాచారం తెలియజేయాలని కోరారు.

అధికారులు ఘనపాటిలు

(మొదటి పేజీ తరువాయి) తార్కాణంగా నిలుస్తుంది. ఉన్నతాధికారులను మభ్యపెట్టడం ఎర్రగుంట్ల పురపాలిక యంత్రాంగం పనితనానికి ఓ మచ్చుతునకగా అభివర్ణించవచ్చు. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాల్సిన అవసరం ఉండదు. అలాగే ప్రజా సమస్యలు చాలా మటుకు పరిష్కారం అవుతాయి. అలాకాకుండా తప్పుడు నివేదికతో ఉన్నతాధికారులను మభ్యపెట్టడం మినహా ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం ఉండదు. మరోవైపు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావించి కొనసాగిస్తున్న ప్రజా సమస్యల వేదిక లక్ష్యానికి ప్రభుత్వ యంత్రాంగమే గండి కొడుతున్నట్లు చెప్పక తప్పదు. ఇంకోవైపు ఫిర్యాదుదారుల సెల్‌ఫోన్లకు మీ సమస్య పరిష్కారం అయినట్లు భావిస్తే ఒకటి నొక్కండి, అధికారులు స్పందించకుంటే రెండు నొక్కండి ఇదే సమస్యను మరో మారు ఫిర్యాదు చేయదలిస్తే మూడు నొక్కండి అంటూ వాయిస్ రికార్డు వినిపించడం నవ్వు తెప్పించకమానదు. ఎర్రగుడిపాడు రస్తా అంశాన్ని మరోమారు పురపాలిక శాఖ ముఖ్య కార్యదర్శికి కొందరు ఫిర్యాదు చేశారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో రాష్ట్ర మానవ వనరుల శాఖ, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మండల యువనాయకులు యనమల మదన్ మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా,యువజన,క్రీడా శాఖ మంత్రి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పాల్గొని 30 కేజీల భారీ కేకును నారా లోకేష్ జన్మదిన వేడుకలను తెలుగు తమ్ముళ్లతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏపీఐఐసీ చైర్మన్ యర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామ రాజు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫి నాయక్, షేక్ ఆర్సీఫుల్లా , మాజీ ఎంపిటిసి జయరాం, బాబుల్ రెడ్డి, సిద్ధక వెంకట్రామి రెడ్డి, మాజీ సర్పంచ్ దేవానంద రెడ్డి, మోహన్ రెడ్డి, గురుస్వామి వెంకటేష్, యాగంటి సుధీర్, దళిత మోక్ష జిల్లా అధ్యక్షుడు ఓబులేసు,మండల తెలుగు యువత అధ్యక్షుడు పక్కీరయ్య, కావలి ఆంజనేయులు,ఉమా శంకర్ రెడ్డి, సయ్యద్ మసూద్, మల్లి, డీలర్ అన్వర్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో: నేటి యువతకు నారా లోకేష్ భరోసా కల్పిస్తున్నాడని ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి పేర్కొన్నారు ఒంటిమిట్ట కోదండ రామస్వామి ఆలయం వెనుకాల గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి రాష్ట్ర విద్యా ఐటి శాఖ మంత్రినారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు భారీ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ ఒంటిమిట్ట చెరువు నీటి సంఘం చైర్మన్ వైస్ చైర్మన్ పాటూరు గంగిరెడ్డి కట్ట యానాదయ్య అంగదాల వెంకటసుబ్బయ్య ఈశ్వరయ్య చింతరాజుపల్లి రమణ ఆర్ఎంపీ డాక్టర్ కృష్ణ సుంకేసుల భాష షఫీ లక్ష్మిరెడ్డి వినోద్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అలాగు మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య మరియు ఒంటిమిట్ట దేశం సీనియర్ నాయకుడు మామిళ్ల ఈశ్వరయ్య ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలోఒంటిమిట్ట మాజీ ఎంపిటిసి ఓబినేని సుబ్బమ్మ పెన్న పేరూరు మాజీ ఎంపీటీసీ మాబు సుభాన్ మాజీ సర్పంచులు మామిళ్ళ శ్రీహరి, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి భవనాసి రాందాస్, రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కార్యదర్శి అడ్వకేట్ ఆదినారాయణ రావు, రాజంపేట అసెంబ్లీ తెలుగు యువత అధ్యక్షులు మునగపాటి వెంకటరమణ, మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి వచ్చిన సీనియర్ కార్యకర్తలు యువకులు పెద్ద సంఖ్యలో బర్తడే కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

ఘనంగా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల శాఖ ఐటి కమ్యూనికేషన్ విద్యాశాఖ మంత్రి జనసారధి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలు గురువారం ఉదయం రాఘవరాజుపురం గ్రామపంచాయతీలోని తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యాలయంలో కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి, సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి,తనయులు ముక్కా విశాల్ రెడ్డి, సాయివికాస్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు శ్రీరామ చంద్ర రాజ్యాన్ని అందిస్తున్న జనసారధికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున హోరెత్తించే నినాదాలు చేయడంతో తెలుగుదేశంపార్టీ కార్యాలయ ప్రాంగణం మొత్తం దద్దరిల్లిపోయింది. ఈ కార్యక్రమంలో సంగరాజు రవికుమార్ రాజు, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, బత్తిన ఆనంద్ యాదవ్, సయ్యద్ లాల్ భాష, కట్టా బాలాజీ, యామల సిద్దేశ్వర, బత్తిన వేణు గోపాల్ రెడ్డి, కట్టా గుండయ్య నాయుడు, కల్లా చలపతి, గునిపాటి చెన్నరాయుడు, కమతం నాగరాజు, నీలకంఠ య్య, గంగరాజు వెంకటేశ్వరరాజు, పొన్నాటి వాసుదేవరెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి, మహేంద్రర్ రెడ్డి, కోడూరు జనార్దన్ నాయుడు, పివిస్ వేణు, సాలాపక్షి చంద్రశేఖర్, లారీ సుబ్బరాయుడు, నాగార్జున, హస్తి చంద్రశేఖర్ రాజు, సంజీవ్ గాంధీనాయుడు, కావటూ రు రవీంద్రనాయుడు, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి, కట్టా మనోజ్ కుమార్, ముప్పాల రాజశేఖర్ రాజు, సయ్యద్ మెహతాజ్ బేగం, మంజుల, బిల్లా కృష్ణమూర్తి ఎన్ఆర్ఐ ప్రెసిడెంట్ బిసి నాయకులు బిల్లా రమేష్ యాదవ్, కొమరాల రాజశేఖర్, అంకిపల్లె భువనేశ్వర్, మునిపెంచల్ రెడ్డి, దుద్యాల జయచంద్ర, నగిరిపాటి సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. నారా లోకేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర బత్తిన ఆనంద్ యాదవ్, కొమరాల రాజశేఖర్, సయ్యద్ లాల్ భాష, అంకిపల్లె భువనేశ్వర్, దాసరాజు సతీష్ కుమార్ రాజు మొక్కలు నాటి నీళ్లు పోశారు. ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాన శిబిరాన్ని చేపట్టారు. అనంతరం రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

అట్లూరులో: యువగళం పాదయాత్రతో టిడిపి ని అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించారని అట్లూరు

మండల పార్టీటీడీపి అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ ఐటి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో లో ఘనంగా తెలుగు యువత అధ్యక్షులు జై కృష్ణారెడ్డి, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల చైర్మన్ బైరగాని సుబ్బమ్మ,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కార్య కర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రిషికేశవ, మాజీ సర్పంచ్ నరసింహులు, ఈశ్వరయ్య, నర్సారెడ్డి, సాంబశివారెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, మస్తాన్ యాదవ్,రామ సుబ్బారెడ్డి, చిలిపి కృష్ణారెడ్డి, సంజీవ్, పరమేష్ యాదవ్ , డీలర్ గంగిరెడ్డి, బత్తల వెంకటసుబ్బయ్య, వేణు, రామచంద్ర రెడ్డి,లక్ష్మీ నరసయ్య,తరులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - ముద్దనూరు : పశు వైద్య శిబిరాలను పోషకులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి వాసా శ్రీనివాస, పశు వైద్యాధికారిని డాక్టర్ హిమ బిందు అన్నారు.మండల పరిధిలోని పెనికలపాడు, యమవరం గ్రామాలలో ఈ శిబిరాన్ని పరిశీలించారు. పశువులకు గర్భకోశ వ్యాధులు, తిరగ కట్టడం, యదకు రాకపోవడం తదితర సమస్యలతో ఉన్న పశువులను పరీక్షించారు. పశువులు, 3695 గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులను అందజేశారు. కార్యక్రమంలో పశు సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

..చలించని అధికారులు

(మొదటి పేజీ తరువాయి) తెగిపోయి ముందున్న కె.వి పల్లి , వగళ్ల, గర్నిమిట్ట, ప్రాజెక్ట్ వెనక ఉన్న గ్రామాలు తీతావా గుంటపల్లి, మఠంపల్లి, తిమ్మాపురం, మునిగి పోతాయని మైనింగ్ ఆపాలని, జిల్లా, రాష్ట్ర మంత్రివర్యులు, ముఖ్యమంత్రి గారికె విన్న విచ్చుకున్న ప్రయోజనం లేకపోవడంతో ఢిల్లీలో ఉన్న గ్రీన్ ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేస్తున్నామని మండలంలోని యువత పర్యావరణ పరిరక్షణ కోసం ముందుకు వచ్చి మన పల్లెలను మనం కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి టివిల్ వెంకటేష్, శ్రీనివాసులు, రమేష్ పాల్గొన్నారు.

యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఏఆర్. సురేష్‌కు ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కారం

విశాలాంధ్ర-మదనపల్లె: భాస్కరా ఆడిటోరియం (బిఎం బిర్లా సైన్స్ సెంటర్) నాంపల్లి, హైదరాబాద్‌లో మాస్టర్ కేశవ కరాటే అకాడమీ ఇండియా వారి ఆధ్వ ర్యంలో ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పుర స్కార్ అవార్డు - 2025. కరాటే రంగంలో విశిష్ట సేవలందించిన మాస్టర్స్, కరాటేలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి వారి ప్రతిభకు నిదర్శనంగా అంతర్జాతీయ స్థాయిలో పురస్కారాలను అందించే కార్యక్రమం జరిగినది. మదనపల్లెకు చెందిన యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఏ.ఆర్ సురేష్ కు ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు-2025 అందజేశారు. యూత్ కరాటే క్లబ్ చెందిన విద్యార్థులకు ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు - 2025 ను షేక్. కాలేషా మస్తాన్, డి.ఏ. హేమంష్, ఎన్. ప్రీతం తేజ్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కేశవ్ కరాటే అకాడమీ ప్రెసిడెంట్ కేశవ్ గౌడ్ ప్రసంగించారు. ఈ అవార్డు ఫంక్షన్ కార్యక్రమానికి శ్రీలంక, నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, లండన్, సౌదీ అరేబియా తదితర దేశాల నుండే కాకుండా దేశంలోని దాదాపు 12 రాష్ట్రాల మాస్టర్స్, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

మెగా రక్తదానం శిబిరానికి మండల టిడిపి నాయకులు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చమ్మర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సంద ర్భంగా మెగా రక్తదాన శిబిరం తెలుగు దేశం పార్టీ రాజంపేట కేంద్రకార్యాల యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కళ్ళే రెడ్డప్ప ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రక్త దానం చేసారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాలేపాటి శివరాం నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు, గ్రామ అధ్యక్షులు సుబ్బరాము,బీసీ నాయకులు బెల్లల రమణ, మండల తెలుగు యువత అధ్యక్షులు మాలేపాటి సురేష్ నాయుడు, ఐ టీడీపీ ఛాంపియన్ యల్ వి రమణ,కిరణ్ నాయుడు,కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసిన బీటెక్ రవి

విశాలాంధ్ర- పులివెందుల : ఉప ముఖ్యమంత్రి ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ను గురువారం విజయవాడలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) కలిశారు. బీటెక్ రవి పులివెందుల నియోజ కవర్గ సమస్యలపై ఉప ముఖ్యమంత్రి తో చర్చిం చారు. కొన్ని సంవత్సరాల నుండి వైఎస్ కుటుం బీకులే ఎమ్మెల్యేలు ఎంపీలుగా అవుతూ వచ్చారు. కొన్ని గ్రామాలలో పులివెందుల పట్టణంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. కడప జిల్లాకు ముఖ్యమంత్రి అయియకుండా సొంత నియోజకవర్గంలో కూడా ఎక్కడి సమస్యలు అక్కడే మధ్యలోనే నిలిచిపోయి ఉన్నాయి. కోట్లాది రూపాయలు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆనాడు నిధులు విడుదల చేసిన వాటిని సద్వినియోగం చేసుకోకుండా పనులన్నీ అలాగే నిలిచిపోయి ఉన్నాయి. అయితే ఆ పనులన్నింటినీ పూర్తి చేయడానికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బీటెక్ రవి కలిసి వాటిని పరిష్కరించాలని ఆయనకు విన్నవించారు. ఉపముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించి బీటెక్ రవి చెప్పిన మాటలన్నీ విని తొందర్లోనే వాటిని పరిష్కరించే దిశలో ప్రయత్నిస్తానన్నారు. అలాగే పులివెందుల నియోజకవర్గంలోని యురేనియం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి కూడ తెలియజేయడం జరిగింది. యురేనియం బాధితులకు అండగా ఉంటామని బీటెక్ రవి గారికి హామీ ఇవ్వడం జరిగింది.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి

విశాలాంధ్ర- అట్లూరు: అట్లూరు మండలంలోని అట్లూరు గ్రామానికి చెందిన ఈరిగోపాల్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథరెడ్డి,తెలుగు అధ్యక్షులు జై కృష్ణారెడ్డి, కాకి ఋషి కేశవ, పరమేష్ యాదవ్, లు కలిసి ఈరిగోపాల్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ తరఫున వారి కుటుంబానికి అన్ని విధాలఅండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈశ్వరయ్య, నర్సారెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, మాజీ సర్పంచ్ నరసింహులు, సాంబశివారెడ్డి, గాండ్లపల్లిలక్ష్మీనరసయ్య, చిన్న, డీలర్ గంగిరెడ్డి, సంజీవ్, మస్తాన్ యాదవ్, చిలిపి కృష్ణారెడ్డి, బత్తల వెంకటసుబ్బయ్య, అరవ రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు పని భారం తగ్గించాలి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ళ సుబ్బరాయుడు

విశాలాంధ్ర-మదనపల్లె: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ, కార్పొ రేషన్లలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పని భారం తగ్గిం చాలని, వర్కర్స్ రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో రిటైర్మెంట్ అయిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ళ సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. గురువారం మదనపల్లి స్థానిక టౌన్ హాల్ నందు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా జనరల బాడీ నేలపాటి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. సుబ్బ రాయుడు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పారిశుద్ధ్య కార్మికుల ఈపిఎఫ్ సమస్యలు అధికారులు తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం మున్సిపల్ వర్కర్స్ సమస్య లపై దృష్టి సారించడం లేదని ఫలితంగా కార్మిక సమస్యలు కుప్పలు తెప్పలుగా పేరుకు పోయాయన్నారు. మున్సిపల్ కార్మికులపై పనిబారం అధికంగా ఏర్పడిందని వాటి నివారణకు కూటమి ప్రభుత్వం వచ్చి ఏడు మాసాలైనా మున్సిపల్ వర్కర్స్ గత ప్రభు త్వంలో చేసిన సమ్మె కాలపు హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందని విమర్శిం చారు. గత మార్చి నుం చి ఏపీసీఓలో నూతన కార్మికులకు పేర్లు నమో దు ప్రక్రియ ఆగిపో వడం, పర్మినెంట్ కార్మికుల రిక్రూట్మెంట్ లేకపోవడంతో పని చేస్తున్న వర్కర్ల మీద పనిభారం పడుతోం దన్నారు.పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని, మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలకు అతి తక్కువ వేతనాలు ఇస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు.కాంట్రాక్ట్, ఆప్కాస్, డైలీ వేజెస్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఉపాధ్యక్షుడు పి.ఎల్ నర్సింహులు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి శ్రీనివాసులు, కార్యదర్శి సురేష్ కుమార్, సీపీఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి, ఏఐటీయూసీ నాయకులు దేవా, తిరుమల,ముభారక్, మదనపల్లి మున్సిపాలిటీ కార్యదర్శి నాగరాజు, కేశవరావు, ఇంద్రాణి, పృథ్వీ రాజ్, ఓబులేసు,ఉమ, భాగ్యలక్ష్మి, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై, కాలువలలో చెత్త వేయరాదు : మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణ పరిధిలోని ప్రతిరోజు ఇంటి నుండి ఇంటింటి చెత్త సేకరణ పూర్తిగా సేకరించి రోడ్ల మీద, కాలువలపై వేయకుండా మున్సిపల్ సిబ్బందికి ఇచ్చి సహ కరించాలని మున్సిపల్ కమీ షనర్ వి.మల్లికార్జున పేర్కొన్నారు. కమీషనర్ మల్లికార్జున పట్టణ పర్యటనలో భాగంగా ఒకటవ డివిజన్ వార్డు శానిటేషన్ అండ్ ఎన్వి రాన్మెంటల్ సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే కోనేటి కాల్వ వీధిలోని రాముని దేవాలయం వద్ద ఉన్న చెత్త పాయింట్ వద్ద చెత్త వేయకుండా అక్కడ ఉన్న కమర్శియల్ షాపుల నుండి వచ్చు చెత్తను ప్రతిరోజు షాపుల వద్ద చెత్తను కలెక్షన్ చేయవలసిందిగా సంబంధించిన శానిటేషన్ విభాగం వారికి ఆదేశాలు జారీ చేశారు. అలాగే కోనేటి కాలువ వీధి మరియు మేదర వీధి తదితర ప్రాంతాలలో పర్యటించి పారిశుద్ధ్య పనులను మరియు ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు వి.సుబ్బరాయుడు, ఎస్.నూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ జన్మదిన వేడుకలు చిన్నారుల మధ్య జరుపుకోవడం సంతోషం

విశాలాంధ్ర- కడపకార్పొరేషన్: రాష్ట్రంలో విద్యార్థు లకు ఉన్నతమైన విద్యను అందిస్తున్న విద్యాశాఖ మం త్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు జిలాని భాష, కడప మైనార్టీ నగర అధ్యక్షుడు ఖాజాపీర్, నగర ఉపాధ్యక్షుడు మన్సుర్ అలీ ఖాన్ తెలిపారు. కడప నగరంలోని న్యూక్రిసెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లోఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగావిద్యార్థుల మధ్య కేక్ ను కట్ చేసి, విద్యార్థులకు పంచిపెట్టి, మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శు భాకాంక్షలను తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం ముందు ఉంటేనే దేశం అభివృద్ధి చెందు తుందని నారా లోకేష్ విద్యారంగా వ్యవస్థలోఎన్నో మార్పులు చేస్తున్నా రన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకు పయనిస్తున్న మంత్రి నారా లోకేష్ మరిన్ని జన్మదిన వేడుకలను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ప్రజల సమస్యలు తెలుసుకుని రాష్ట్ర ప్రజలకుసంక్షేమం అభివృద్ధి చేయడంలోతండ్రికి తగ్గ తనయుడిగా నారా లోకేష్ పేరు పొందారున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ సెక్రెటరీ ఎస్ దాని, అస్లాం, సాదక్ తదితరులు పాల్గొన్నారు

సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

విశాలాంధ్ర-గాలివీడు: సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్సై రామకృష్ణ అన్నారు. గురువారం పోలీస్ సిబ్బందితో కలసి గ్యాస్ గోడౌన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించక రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు.

టీడీపీ కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదినం సంధర్భంగా పట్టణం లోని నెహ్రూ రోడ్డులో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో జన్మదిన వేడుకలను ఘణంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య, మాజీ మున్సి పల్ చైర్మెన్లు ఆసం రఘురామిరెడ్డి, వీఎస్ ముక్తియార్, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నవయువ కిశోరం, యువగళం పాదయాత్రతో రాష్ట్రంలో ప్రజలతో మమేకమై తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.యువత బంగారు భవిష్యత్తుకై లక్షల ఉద్యోగాలను తీసుకురావడానికి పలు కంపెనీలతో ఒప్పందంతో శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, రాజుపాళెం మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర్ రెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, యువ నేత బచ్చుల వీరప్రతాప్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక గీతాశ్రమంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జాతీయ భద్రత వారోత్సవాలకు సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో మురళీధరన్, ఎంవిఐలు రవీంద్రనాయక్, హేమకుమార్, ఆర్టీసి డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ ఎం.భాస్కర్ ముఖ్య అతిధులుగా హాజరై ట్రాఫిక్ నిబం ధనలు పాటించకపోవడం వల్ల కలిగే నష్టాలు, ప్రాణ నష్టం వీటన్నింటిని గురించి విధ్యార్థిని, విధ్యార్థులకు అవగాహన కల్పిం చారు. విధ్యార్థులు ఎక్కువ ద్విచక్ర వాహణాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కళాశాల కో ఆర్డి నేటర్ గౌరిశంకర్ మాట్లాడుతూ తమ కళాశాల విధ్యార్థులకు పలు అవగాహణ కార్యక్రమాలు నిర్వహించామని, చాలా మందికి స్ఫూర్తిదాయకంగా మా విధ్యార్థులు ఉంటారని అన్నారు. కళాశాల మేనేజ్‌మెంట్ పృధ్వి నారాయణ మాట్లాడుతూ టూ వీలర్‌పై ముగ్గురు అంతకుమించి నలుగురు ప్రయాణించడం క్రమశిక్షణా రాహిత్యం అని అలా చేయడం వల్ల వారి ప్రాణాలతో పాటు ఎదురుగా ప్రయాణించే వారి ప్రాణాలు కూడ రిస్క్‌లో పెట్టినట్టు అవతారని కావున టూ వీలర్‌పై ఒకరు లేదా ఇద్దరు మాత్రమే ప్రయాణించాలని పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ గౌరిశంకర్, పృధ్వి నారాయణ, దావీద్, మౌనయ్య, శారద, భవాణీ, విధ్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యత :డిఎస్పీ కొండయ్య నాయుడు

విశాలాంధ్ర- మదనపల్లె : పెండింగ్ కేసుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత నివ్వాలని డిఎస్పీ కొండ నాయుడు ఆదేశించారు. గురువారం మదన పల్లె రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆయన పర్యవేక్షించారు. రికార్డులను పరిశీలించి, పెండింగ్ కేసులపై ఆరా తీశారు. పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని సిఐ రామచంద్ర, ఎస్సై గాయత్రి లను ఆదేశించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రజల శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులు ముందుంటారన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించాలని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని పోలీస్ అధికారులను, సిబ్బందిని ఆదేశించామన్నారు. అందుకు అనుగుణంగా పోలీసులు పనిచేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిరంతరాయంగా ప్రజా సంక్షేమం కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులందరూ పనిచేస్తున్నారని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, నియమించి నియమ నిబంధనలను పాటించి, కలిసి నడవాలని కోరారు.

తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కిషోర్

విశాలాంధ్ర- పీలేరు : కలికిరి తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ (టిఎన్ టియుసి) అనుబంధ సంఘం తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం డైరీ, క్యాలెండర్ ఘనంగా విద్యుత్ కార్మికులతో కలిసి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కలికిరి మండలం ఎమ్మెల్యే స్వగ్రామం నగిరిపల్లిలో గురువారం జరిగింది.ఆయన మాట్లాడుతూ కార్మిక సంఘం బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీకి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉండాలని సంఘం సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమానికి వెంటనే స్పందించి పాల్గొన్నందుకు విద్యుత్ కార్మికులందరూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలుపుకుంటూ హర్షం వ్యక్తం చేశారు.అనంతరం పీలేరు చేరుకుని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఈ ఈ) వై. చంద్రశేఖర్ రెడ్డి విద్యుత్ కార్యాలయంలో ఆయన చేత కూడా క్యాలెండర్, డైరీ ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ అధ్యక్షులు వి, రెడ్డి భాష, గౌరవ సలహాదారులు మహమ్మద్ రఫీ, డివిజన్ కార్య దర్శి పూల రెడ్డప్ప, ఉపాధ్యక్షులు షేక్ ఆరీఫుల్లా, కార్యనిర్వాహక అధ్యక్షులు వి. శ్రీనివాసులు, డివిజన్ ఆర్గనైజింగ్ కార్యద్శి, ఏం. హిమాచల్ రెడ్డి.ఈసీ మెంబర్స్ హరినాథ్ రెడ్డి, అక్బర్ సలీం పాల్గొన్నారు.

విధ్యార్ధుల నడుమ నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలోని నడింపల్లె వీధిలో గల ప్రభుత్వ విధ్యార్ధుల వసతి గృహం నందు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదినం సంధర్భంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బచ్చల వీర ప్రతాప్ హాస్టల్ విధ్యార్ధులతో కలిసి కేక్ కట్ చేసి విధ్యార్ధులకు పం పిణీ చేశారు. సుభాష్ చంద్రబోస్ జన్మదినం సంధర్భంగా హాస్టల్ ప్రాంగణంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి దేశానికి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ వైఎస్ జబీవుల్లా, విధ్యార్ధి సంఘం నాయకులు రెడ్డి సుధీర్, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి ధరఖాస్తులు చేసుకోవాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలో సొంత స్థలము కలిగి ఉండి ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పధకం కింద ప్రభుత్వ సబ్సిడి ద్వారా సొంతంగా ఇళ్లు నిర్మించుకోవడానికి పురపాలక సంఘం పరిధిలో అర్హులైన లబ్దిదారుల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తామని మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున ఒక ప్రకటనలో కోరారు. ఈ ఇంటి నిర్మాణం కొరకు పురపాలక సంఘంలో సొంత స్థలం కలిగి ఉండి ప్రభుత్వ సబ్సిడి(పి.యం.ఎ.వై 2.0పధకంకింద ఏ.పీహౌసింగ్ కార్పొరేషన్ ద్వారా రూ.2,50,000)ల ద్వారా సొంతంగా ఇళ్లు నిర్మించుకోవడానికి ఆసక్తి ఉన్న లబ్దిదారులు మీ దగ్గరలో ఉన్న సంబంధిత వార్డు సచివాలయంలో అమినిటి సెక్రటరీని కలిసి లబ్దిదారుల ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, పాన్ కార్డు, కులం సర్టిఫికెట్, ఆధార ధృవీకరణ సర్టిఫికెట్, ల్యాండ్ డాక్యుమెంట్స్, బ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్ తదితర పత్రాలను సమర్పించి ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి:కడప ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కడప నగరపాలక సంస్థలో పని చేస్తున్న అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగర పాలక సంస్థకు సంబంధించిన పన్నులు నగరపాలక సంస్థ అభివృద్ధి కొరకు కార్పొరేషన్‌కు రావలసిన పన్నును త్వరగా కట్టించాలన్నారు. ఎవరికైనా పన్ను ఎక్కువ వస్తుందని ఫిర్యాదు అందితే సంబంధిత ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. శానిటేషన్‌కు సంబంధించి 50 డివిజన్లో వారానికి రెండుసార్లు గ్యాంగ్ వర్క్ నిర్వహించి కడప నగర సుందరీకరణకు తోడ్పడాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. అధికారులపై ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన అటువంటివారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పేసినట్టు తెలుస్తోంది.నగరపాలక సంస్థకు నష్టం వాటిల్ల విధంగా ఏ అధికారి ప్రవర్తించ వద్దని ఆదేశించినట్లు తెలుస్తోంది. ఈనెల 31 అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం మోపాలని పిలుపునిచ్చినట్లు తెలుస్తోంది.క్లీన్ కడపలో భాగంగా నగరంలో ఎటువంటి ఫ్లెక్సీలను అనుమతించ కూడదని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వకు సంబంధించిన ఫ్లెక్సీలు మినహా ఏ ఒక్క రాజకీయ నాయకులకు అనుమతి ఇవ్వకూడదని ఆదేశించారు.ఈ సమీక్షలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి పాల్గొన్నాడు.

యువతకు స్ఫూర్తి నారాలోకేష్ - స్పోర్ట్స్ మల్లి

విశాలాంధ్ర- పీలేరు : యువతకు స్ఫూర్తి నారాలోకేష్ అని పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులు, టీడీపీ యువ నాయకుడు స్పోర్ట్స్ మల్లి అన్నారు.తెలుగుదేశం పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు పార్టీని బలోపేతం చేస్తు, తన పాదయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజలందరితో మమేకం అయి, జనసేన, బీజేపీ ని కలుపుకొని, పార్టీలోని వారందరిని కలుపుకుంటు కూటమి ప్రభుత్వని అధికారం లోకి తెచ్చి తండ్రి తగ్గ తనయుడని నిరూపించుకున్నారని అన్నారు.

ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- పీలేరు :పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐ టి విద్య శాఖ మంత్రి యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు పీలేరు నియోజకవర్గ స్థాయిలో వాడ వాడల ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా పీలేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి శ్రేణులు మహిళలు అనుబంధ సంఘాలు నల్లారి అభిమానుల మధ్య కేక్ కట్ చేసి నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలుపుతూ అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా, యువ గళం రథసారథిగా విద్య, వ్యవస్థలు నవీన మార్పుతో యువతకు అండగా నిలిచి కోటి మంది సభ్యత్వాలతో టీడీపి కార్యకర్తలకు అండగా నిలిచిన యువ నాయకుడు యువతరానికి స్ఫూర్తిగా యువనేత నారా అంటూ కొనియాడారు. రానున్న రోజుల్లో రాష్ట్రం గర్వించదగ్గ గొప్ప నేతగా నారా లోకేష్ ఎదగాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, మహిళలు, నల్లారి అభిమానులు, పలువురు పాల్గొన్నారు.

మిట్స్‌లో జనరేటివ్ ఎఐ టూల్స్ తో ఇన్నోవేట్: ఎ కెయెన్ఐఎంఈ బేస్డ్ అప్రోచ్ పై నిపుణుల ప్రసంగం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగం వారు ఇన్స్టిట్యూషన్ యొక్క ఇన్నోవేషన్ కౌన్సిల్‌తో కలిసి, "ఇన్నోవేట్ విత్ జనరేటివ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ టూల్స్: ఎ కెయెన్ఐఏంఈ బేస్డ్ అప్రోచ్ అను అంశం పై ఎక్స్పర్ట్ టాక్ ను నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మరియు రిసోర్స్ పర్సన్‌గా నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ వరంగల్‌లోని ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ కె. రవి కిషోర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జనరేటివ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ టూల్స్ పరివర్తన సామర్థ్యాన్ని మరియు పరిశ్రమలలో వాటి అనువర్తనాలను పరిశీలించారు. జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆగమనం పరిశ్రమలలో ఆవిష్కరణల దృశ్యాన్ని విప్లవాత్మకంగా మార్చింది అని, ఒకప్పుడు పూర్తిగా భవిష్యత్తుకు సంబంధించినవిగా భావించిన తెలివైన పరిష్కారాలను సృష్టించడానికి వీలు కల్పించింది అని అన్నారు. ఈ పరివర్తనకు సహాయపడే అనేక సాధనాలలో, డేటా అనలిటిక్స్ మరియు మెషిన్ లెర్నింగ్ కోసం ఓపెన్-సోర్స్ ప్లాట్‌ఫామ్ అయిన , శక్తివంతమైన మరియు అందుబాటులో ఉండే వనరుగా నిలుస్తుంది అని ఆయన అన్నారు. ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ నమూనాలను నిర్మించడానికి మరియు అమలు చేయడానికి శక్తివంతమైన సాధనంగా ఓపెన్-సోర్స్ డేటా అనలిటిక్స్ ప్లాట్‌ఫామ్ అయిన కెయెన్ఐఏంఈ యొక్క ప్రాముఖ్యతను ఆయన విద్యార్థులకు చెప్పారు. ఆరోగ్య సంరక్షణ, ఆర్థికం మరియు ఆటోమేషన్ వంటి రంగాలలో వినూత్న పరిష్కారాల కోసం జనరేటివ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ని ఎలా ఉపయోగించుకోవాలో ఈ కార్యక్రమంలో వివరించారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో తాజాగా ఉండటం మరియు ఆవిష్కరణ-ఆధారిత మనస్తత్వాన్ని పెంపొందించడం ప్రాముఖ్యతను ఆయన విద్యార్థులకు వివరించారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ చొక్కనాదం తదితరులు పాల్గొన్నారు.

కురుబలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

మూడోసారి ఏపీ కురుబసంఘం రాష్ట్ర అధ్యక్షులుగా జబ్బల శ్రీనివాసులు

విశాలాంధ్ర-మదనపల్లె: రాష్ట్రంలోని కురుబ కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఏపీ కురుబ, కురుమ, కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని శ్రీరామతులసీ కల్యాణమండపంలో శ్రీ భక్త శ్రేష్ట కనకదాసు 537వ జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించారు. మొదట భక్త కనకదాస చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభికులను ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు జబ్బలశ్రీనివాసులు మాట్లాడుతూ రెండోసారి రాజ్యసభ సభ్యులుగా పదవీబాధ్యతలు స్వీకరించిన కురుబ కులస్థులు ఆర్.కృష్ణయ్యకు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యంగా రాయలసీమలో కురుబల జనాభా రాజకీయాల్లో గెలుపు ఓటములను నిర్ణయించే స్థాయిలో ఉన్నప్పటికీ, రాజకీయంగా కురుబలకు ఆశించిన న్యాయం జరగడం లేదన్నారు. కురుబలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించేందుకు రాష్ట్రంలోని ప్రధాన రాజకీయపార్టీలు ముందుకురావాలన్నారు. కురుబలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా కురుబ సంఘం ఆధ్వర్యంలో చైతన్యయాత్రలు నిర్వహించనున్నామని, ఏప్రిల్ 2న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నియోజకవర్గం కుప్పం నుంచి యాత్రను ప్రారంభిస్తామన్నారు. గొర్రెలు, మేకల కార్పొరేషన్ చైర్మన్ పదవిని, కురుబ కులస్థులకే కేటాయించాలన్నారు. తిరుపతిలో ఇతర కులాలకు కేటాయించిన విధంగానే కురబ కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయించాలన్నారు. టీటీడీ, శ్రీశైలం దేవస్థానబోర్డులో కురుబ కులస్థులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.2018లో కుప్పం ననియాల సభలో 1,200 గొర్రెల యూనిట్లను ముఖ్యమంత్రి చంద్రబాబు మంజూరుచేస్తే అందులో కేవలం 300 యూనిట్లు మాత్రమే కురుబలకు అందాయని, మిగిలినవి ఇతర కులస్థులకు దక్కాయన్నారు.మూడోసారి రాష్ట్ర అధ్యక్షుడిగా జబ్బలశ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కురుబ యువత వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోటిసురేష్(బత్తలపల్లె), యువత అధ్యక్షులుగా బీజేపీ.కాటమయ్యను ఎన్నుకున్నారు. ప్రస్తుత కమిటీ మూడేళ్లు అమలులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వసికెరి కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, లింగమూర్తి, విఠల్‌గౌడ్, శివ, దండుకేశవ, కప్పలఅనిల్, రిటైర్డ్ డీఎస్పీలు పోతప్ప, నంజుండప్ప, రాయచోటి సుధాకర్, రవిశంకర్, ఈశ్వరయ్య, మురళీ, కురబ కార్పొరేషన్ డైరెక్టర్లు పరిమళ, వల్లిగట్ల వెంకటరమణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా పశువైద్య శిబిరాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పశు సంవర్దకశాఖ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఇక్కడి పశు వైద్యులు శిబిరాల్లో పాల్గొంటూ నోరు లేని మూగజీవాలకు వైద్య సేవలందిస్తుండడం విశేషం. గురువారం మాలెపాడు గ్రామంలో నిర్వహించిన శిబిరాన్ని అసిస్టెంట్ డైరెక్టర్, ఐఎస్ డీపీ డా.పి.రమణారెడ్డి పరిశీలించగా ఎర్రగుంట్ల అసిస్టెంట్ డైరెక్టర్ డా.పి.మునెయ్య, పోట్లదుర్తి, చిలమకూ రు పశు వైద్యాధికారులు డా.జ్యోతి, డా.మహేశ్వర్‌రెడ్డి వైద్యసేవలందించారు. సహాయ సిబ్బంది కూడా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా 65 పశువులకు వైద్య చికిత్సలు చేయ డంతో పాటు 326 గేదెలు, 57 దూడలు, 238 మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందు తాపించారు. 8 గేదెలకు గర్భకోశ నివారణ చికిత్సలు చేశారు. ఉచిత పశువైద్య శిబి రాల నిర్వహణ పట్ల పశుపోషకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా సేవకుడు లోకేష్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నిత్యం ప్రజల లో ఉంటూ ప్రజాసేవ ధ్యేయంగా పనిచేస్తున్న నారా లోకేష్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఎస్ అమీర్ బాబు అన్నారు. గురు వారం నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భముగా కడప నగరంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద భారీ కేక్ కటింగ్. ఆన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ఆదర్శనీయుడైన పాలకుడువై, నిండు నూరేళ్లు వర్ధిల్లాలని అభిలషిస్తూ... ఆయన ఈ రాష్ట్రంలో పోయిన వైసిపి ప్రభుత్వం లో ఎన్నో వెనుకబడిన పెట్టుబడులను తీసుకొని రావడంలో ఎంతో అలుపు ఎరగని కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలి శెట్టి హరిప్రసాద్ , కొండా సుబ్బయ్య, నజీర్,బండి జయ శేఖర్, మాస కోదండరాం, రామలక్ష్మమ్మ, కొంగాని శ్రీనివాస్ యాదవ్, నసార్ అలీ, నాదెళ్ల దస్తగిరి , ఆదిల్,అనిక రమణ, రాయల్ కరిముల్లా , తాటగిరి నిర్మల , బీదోళ్ళ స్వర్ణలత , చిప్పగిరి మీనాక్షి , ఓ. విజయమ్మ ఘట్టమనేని శ్రీదేవి నాయుడు , తదితరులు పాల్గొన్నారు.

అతివేగం ప్రాణాలకు ప్రమాదం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : అతివేగంగా ప్రయాణించడం వలన ప్రాణాలకు ప్రమాదమని జమ్మలమడుగు పంచాయతీరాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్యామ్ సుందర్ రాజు పేర్కొన్నారు. గురువారం రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలోని పంచాయతీరాజ్ శాఖ కార్యాలయం నుండి ఆర్టీవో కార్యాలయం, ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ భాస్కర్ రెడ్డి, మండలి ఇంజనీరు శ్రీనివాస్ రావు మరియు పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యువజన సమస్యలపై క్రియాశీలక ఉద్యమాలు చేయాలి

ఏఐవైఎఫ్ నగర సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి వెంకటశివ

విశాలాంధ్ర-కడప రూరల్ : యువజన సమస్యలపై క్రీయాశీలక ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ నగర కార్యదర్శి వెంకటశివ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు దస్తగిరి పిలుపునిచ్చారు. గురువారం కడప లో సీపీఐ జిల్లా కార్యాలయం లో ఏఐవైఎఫ్ నగర సమావేశం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లడుతూ జిల్లా ఉద్యోగ ఉపాధి అవకాశలు లేక బెంగళూరు, చెన్నై హైదరాబాద్ కు వలస వెళుతున్నారని అన్నారు. కొప్పర్తి పారిశ్రామికవాడలో కావాల్సిన భూములు ఉన్నాయని కానీ అనుకున్న స్థాయిలో పారిశ్రామిఖ అభివృద్ధి జరగలేదన్నారు. కొప్పర్తి పారిశ్రామి కావాడలో పరిశ్రమల ఏర్పాటుకు ఉద్యమించాలని, అక్కడ అభివృద్ధి జరిగితే కడప చాలా అభివృద్ధి జరుగుతుం దన్నారు. అదేవిధంగా శిలాఫలకకు పరిమితమైన కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణంకు క్రియాశిలక ఉద్యమాలు చేయాలన్నారు.

కడప నగర కమిటీ ఎన్నిక : ఏఐవైఎఫ్ కడప నగర నూతన కమిటీ నీ 17 మంది సభ్యులతో ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా ప్రదీప్, కార్యదర్శిగా శివ నాగేంద్ర, ఉపాధ్యక్షులుగా చైతన్య, నాగార్జున, వీరాంజనేయులు, సహాయ కార్యదర్శులుగా సంజయ్, రాహుల్, ఫనీంద్ర, కోశాధికారిగా రాజేష్‌లను ఎన్నుకోవడం జరిగింది.

అధైర్యపడకండి.. అండగా ఉంటా

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

విశాలాంధ్ర - బద్వేలు : అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైఎస్సార్ సీపీ శ్రేణులకు తప్పుడు కేసులతో భయభ్రాంతులకు గురి చేస్తున్న అధికార పార్టీ చర్యలకు ఏ ఒక్కరు అధైర్పడవద్దన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి అన్నారు. బద్వేలు మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి బెయిల్ పై విడుదలైన సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పి భరోసా నిచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోవిందరెడ్డిమాట్లాడుతూ అక్రమ కేసులు బనాయించారన్నారు. రాజకీయ కక్ష సాధింపులతో సంక్రాంతి పండగ పూట కుటుంబ సభ్యులకు దూరంగా జైల్లో ఉండడం బాధాకరమని వారి కుటుంబ సభ్యుల మనోవేదనను చూసినప్పుడు చాలా బాధేసింద న్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి వెన్నుదన్నుగా నిలుస్తున్న నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఏ కష్టం వచ్చినా తమ కుటుంబ సభ్యుడిలా తోడుగా నిలుస్తామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను నిర్వీర్యం చెయ్యాలని అధికార ప్రతిపక్షం ఎన్నికుట్రలు, కుతంత్రాలు పన్ని నా కార్యకర్తలు, నాయకులు, అభిమానులలో ధైర్యం చెక్క చదరలేదన్నారు. అబద్దాలను వాస్తవాలుగా నమ్మించేందుకు కూటమి ప్రభుత్వం డ్రైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. అధికార పార్టీ వారు చేస్తున్న వేదింపులకు సమిష్టిగా ఎదుర్కొందామన్నారు. ప్రభుత్వాలు వస్తూంటాయి, పోతుంటాయని, న్యాయం, ధర్మం ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ,మాజీ మున్సిపల్ చైర్మన్ మునయ్య, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు, పార్టీ సీనియర్ నాయకులు పోలి రెడ్డి,చెన్న కృష్ణారెడ్డి, కేశవరెడ్డి, పుత్రశ్రీరాములు, రాష్ట్ర సగర విభాగ అధ్యక్షులు బంగారు సీనయ్య, కౌన్సిలర్ సత్యం, నాగం సుబ్బారెడ్డి మౌలాలి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్నమాచార్య యూనివర్సిటీలో చేతిరాతపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర -రాజంపేట: బోయనపల్లిలోని అన్నమాచా ర్య యూనివర్సి టీలో గురువారం జాతీయ చేతిరాత దినోత్సవాన్ని పురస్కరించు కొని చేతిరాతపై అవగాహన సదస్సును టచ్ స్టోన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అసోసియేట్ ప్రొఫెసర్, గ్రాఫాలజిస్ట్ డాక్టర్ కాశిగారి ప్రసాద్ మాట్లాడుతూ చేతిరాత ద్వారా వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవడం ఒక కళ మరియు శాస్త్రం అని వారు పేర్కోన్నారు. చేతిరాత అనేది కేవలం భావ వ్యక్తీకరణకు ఒక సాధనం మాత్రమే కాదని, అది మన భావాలు, మనసు స్థితి, వ్యక్తిత్వ లక్షణాలను ప్రతిబింబించే ఒక అద్దమన్నారు. ప్రతి అక్షరం ఒక ముద్ర, ప్రతి పంక్తి ఒక గాథ అనివారు తెలియజేశారు. గ్రాఫాలజీ అనేది చేతిరాతలోని చిహ్నాలు, అక్షరాలు, మరియు శైలులను విశ్లేషించి వ్యక్తిత్వ లక్షణాలను అర్థం చేసుకునే శాస్త్రమని, ప్రతీ అక్షరం మన మనసులోని భావాల దర్పణమని వారు పేర్కొ న్నారు. కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ మాట్లాడుతూ ఒత్తిడి ఎక్కువగా ఉన్న రాత పట్టుదల, ఆత్మవిశ్వాసం కలిగి ఉంటుందని, అలాగే కాంతి ఒత్తిడి సహజసిద్దమైన భావాలు మరియు సున్నితత్వం కలిగి ఉంటుందన్నారు. వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఇంతటి విలువైన, అమూల్యమైన చేతి రాత గురించి విద్యార్థులు అవగాహన పెంచుకొని ప్ర యోజనాన్ని పొందాలని వారు సూచిం చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి బాలనాగేంద్ర ప్రసాద్, టచ్ స్టోన్ కో-ఆర్డినేటర్ పి విజయ్ కుమార్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

తిరుమల మహా పాదయాత్ర ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -రాజంపేట: వాల్మీకిల 17వ తిరుమల మహా పాదయాత్రను విజయవంతం చేయాలని రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ నల్లబోతుల ఈశ్వరయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 వ తేదీన శనివారం బోయపాలెం వీధిలో శ్రీ రామాలయం గుడి నుండి ఉదయం 6 గంటలకు పూజ కార్యక్రమం అనంతరం అన్నమయ్య సంకీర్తన లతో భక్తులు బయలుదేరుతారు అని ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిల్నుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు శంకరయ్య , శ్రీహరి , నాగరాజ , మణీ, భోగ్యం బాబు, నరసింహ పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం నందు వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో మొదట ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ,తదంతరం నాయకులు నేతాజీ ఘనతను గురించి, స్వాతంత్ర ఉద్యమంలో ఆయన చేసిన సేవలు గురించి కొనియాడారు, కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ లు హాల్ గంగాధర్ రెడ్డి, హఫీజ్, నూర్ భాషా రాష్ట్ర అధ్యక్షులు రసూల్, జేసీఎస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్, సీనియర్ నాయకులు ఏర్వ వెంకట సుబ్బయ్య,కౌన్సిలర్ లు గండి రాము, ఖాదర్,కో ఆప్షన్ చంద్రమౌళి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ల భాస్కర్, నాయకులు హరి,రాయుడు, మొహమ్మద్,మెకానిక్ శేఖర్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగులు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి మంత్రి నారా లోకేష్ ఎనలేని కృషి చేస్తున్నారని ఫలితంగా రాష్ట్రంలో మూడు లక్షల ఉద్యోగాలను నిరుద్యోగులకు అందించారని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా 2000 మొక్కలను రాజంపేట నుంచి పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ హత్యారాల కామాక్షి త్రేతేశ్వర స్వామి ఆలయం చుట్టుపక్కల వరకు మొక్కలు నాటారు. అనంతరం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ వద్ద నిర్వహించిన కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లెల శ్రీవాణి, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, పట్టణ అధ్యక్షులు డిఆర్ఎల్ మనీ, మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.